


# నవభూమి

## జిల్లా అనుబంధం

25 సెప్టెంబర్,2024 బుధవారం పేజిలు:11

www.epaper.navabhoomi.in


# కూలీలపై పిడుగుపాటు

- ఇద్దరు మృతి
- ఒకరి పరిస్థితి విషమం
- మరో నలుగురికి గాయాలు



**దమ్మపేట సెప్టెంబర్ 24 నవభూమి:** దమ్మపేట మండలంలో కూలీల కుటుంబాల్లో విషాదం అలుముకుంది. జగ్గారం గ్రామంలో అరటి తోటలో మంగళవారం సాయంత్రం పని ముగించుకుని వర్షం వస్తుందటంతో ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం వేచి చూస్తున్న కూలీలపై పిడుగు రూపంలో మృత్యువు విరుచుకుపడింది. ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగ అయిదుగురు గాయపడ్డారు. అరటి తోటలో పనిచేస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుస్తుండటంతో బయటకు వచ్చిన కూలీలు ఆటో కోసం వేచి చూస్తుండగా పిడుగుపాటుకు గురయ్యారు. సున్నం అనూష(23 ), కట్టం నాగశ్రీ (18 )లు ఇద్దరు (అవివాహితలు) అక్కడికక్కడే మృతిచెందగా రాజమ్మ, సీతమ్మ, రత్తమ్మ, మరో ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను సత్తుపల్లిలోని ప్రైవేట్ హాస్పటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పిడుగుపాటుతో గ్రామంలో విషాదం నెలకొంది. గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటం తో ఖమ్మం తరలించారు. కాగా మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు



## గీత కార్మికులకు కాటమయ్య

# రక్షక కవచ కిట్లు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మద్దతు ధరపై చివరి గింజ వరకు పెసర్లను కొనుగోలు చేయాలి
- స్టాం వాటర్ డ్రైయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

7

**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 24:** గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు.

కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్ద మద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కాటమయ్య రక్షక కవచం కిట్టు వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

## అక్టోబర్ 9న సింగరేణి కార్మికులకు లాభాల

# బోనస్ చెల్లింపు

- ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు
- ఒక్కొక్కరికి రూ.25 వేలు
- కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ చెల్లింపు పై తక్షణమే విధివిధానాలు ఖరారు
- అధికారులను ఆదేశించిన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్



**కొత్తగూడెం సెప్టెంబరు 24 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే అక్టోబర్ 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఉదయం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం. సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా 90 వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది. సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లాభాల వాటా బోనస్, పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు రూ.900 కోట్లు సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యంలో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఅండ్ ఎండీ ఆదేశాలు జారీ చేశారు.

## తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు
- 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 604 సైకిళ్ళ పంపిణీ
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి











**ఖమ్మం నవభూమి బ్యూరో,సెప్టెంబర్ 24:** తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి రూ. 23.50 లక్షల అంచనా విలువతో చేపట్టిన జిల్లా పరిషత్ హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పట్ల ప్రజలకు ఉన్న చులకన భావం మరిపించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు విశ్వసించి కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 936 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇది చాలా సంతోషమని, దీనికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ కరెంట్ రెండు మూడు రోజులలో అందించడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకుని 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలు 604 మందికి సైకిళ్ళు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రిల్లో మినరల్ వాటర్ ప్లాంట్ లను దసరా సెలవులు లోపు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్య, వైద్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. పాఠశాల శుభ్రం చేసేందుకు కార్మికులు లేక, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు గురవుతున్నామని హెడ్ మాస్టర్ లు తెలియజేసిన సమస్యను క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, అదేవిధంగా పాఠశాలను శుభ్రం చేసేందుకు ప్రతినెల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ విద్య కోసం టెక్నికల్ బృందం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, క్రీడలను సైతం తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, త్వరలో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో పాఠశాలలకు తల్లిదండ్రులు పంపుతున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పిల్లలకు ఉంటుందని, మనం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కష్టపడి చదువుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 5 రకాలుగా విద్య పై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరుపై ప్రతి రోజూ పర్యవేక్షణ, జవాబుదారీతనంతో పేరెంట్, టీచర్స్ మీటింగ్, స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ ప్రైవేట్ కంటే మెరుగ్గా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. వంద శాతం 10వ తరగతి పరీక్ష ఫలితాలు సాధన దిశగా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం 8 నుండి 10వ తరగతి చదువుతున్న కూసుమంచి మండలానికి చెందిన 102 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పాఠశాల హెచ్ఎం వీరస్వామి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత

- మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి
- బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి ఘన సన్మానం.
- అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శిగా ప్రజల మన్ననలు
- స్వచ్ఛత విధుల్లో ఆమెకు ఆమే సాటి..
- పరిశుభ్రత, తడి, పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన







**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 24-** అంకితభావంతో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత మంచి గుర్తింపు తెచ్చుకున్నదని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలం, తిరుమలాయపాలెం గ్రామంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి భానోత్ సునీత బదిలీపై వెళ్లిన సందర్భంగా పంచాయతీ సిబ్బందితోపాటు, గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి స్వచ్ఛత విధుల్లో ఆమెకు ఆమె సాటి అని ఆయన అన్నారు.చేస్తున్న పని ఉసరించుకోకుండా ప్రజల ఆరోగ్యం పరమావధిగా ప్రతిరోజు స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొన్నదన్నారు. గ్రామానికి అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శి.. బానోత్ సునీత.. మాజీ సర్పంచ్ కొండబాల కొండబాల వెంకటేశ్వర్లు. గ్రామానికి అత్యుత్తమ సేవలు అందించిన కార్యదర్శిగా ప్రజల మన్ననలు పొందిందని తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు అన్నారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆమె కృషి,సేవలు ఎనలేనివని ఆయన అన్నారు..ఆమె సేవలు ఎంతో ప్రశంసనీయమని, గ్రామ ప్రజలతో మమేకమై నిస్వార్ధంగా పనిచేసిన పంచాయతీ కార్యదర్శిగా పేరొందిందని ఆయన ఆయన కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో ఆమె కృషి చెప్పుకోదగ్గ విషయమని వారన్నారు. నేను సర్పంచ్ గా ఉన్న కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు 133 ప్లాట్లు ఇవ్వడంలో ఆమె కృషి చెప్పుకోదగ్గ విషయమని కొండబాల అన్నారు.అంతేకాకుండా గ్రామపంచాయతీకి అదనపు ఆధాయాన్ని సమకూర్చుతూ సానికులు అధికారుల నుంచి ప్రశంసలు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత బదిలీపై వెళ్తున్న సన్మాన గ్రహీత పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల మన్సూర్ పోలే పొంగు సంధ్య వీణ సుజాత కౌసల్య రాజేష్ రమేష్ ఏసుబాబు సాయి చుంచు రాము జక్కుల రాజేష్ గొలుసు ఉపేందర్ కొమ్ము వీరబాబు రాగోలు చిరంజీవి కొండలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రూ. కోటి విలువ చేసే గంజాయి స్వాధీనం

- కీలక నిందితులు మునవర్ అలీ, దత్తు పంచాల అరెస్టు
- ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి





**కొత్తగూడెం సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** ఆంధ్రా ఒరిస్సా బార్డర్ నుంచి పెద్ద మొత్తంలో హైదరాబాద్కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నారని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. కోటి విలువ చేసే గంజాయి వాహనాలను, పది మంది నిందితులను, రెండు కార్లను, మూడు బైకులను, తొమ్మిది సెల్ ఫోన్లను, పది మంది నిందితులను పట్టుకున్నామని తెలిపారు. కుటుంబంపై గంజాయి నేరాల మరకలు. నిన్న మొన్నటి వరకు తండ్రి సదయ్య గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ జైలుపాలైతే.. నేడు భార్య అపర్ల, కుమారుడు నేరళ్ల అఖిల్ గంజాయి అక్రమ రవాణ చేస్తు పట్టాబాడ్డరు. వీరికి మూడు రాష్ట్రాల్లో ఎన్ని కేసులు పెట్టినా.. గంజాయి అక్రమ రవాణ మార్గంలో ప్రయాణం చేస్తు నేరాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్న మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. తీగలాగితే డొంకంతా కదిలినట్లుగా మునవర్ అలీ పట్టుబడిన నిందితులతో సంబందం కలిగి ఉండడం కొస మెరుపు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకొని పది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరుళ్ల అపర్ణ కుమారుడు నేరేళ్ల అఖిల్ అంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో 100 కిలలో గంజాయిని తరలిస్తూ తల్లికొడుకులు పట్టుబడడం విస్మయానికి గురి చేస్తుంది. నేరేళ్ల అపర్ణ భర్త నేరేళ్ల సదయ్య కూడ గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసుల చిక్కి జైలు పాలయ్యాడు. ఈక్రమంలో ఆతడి వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అతని భార్య, కుమారుడితో కలిసి గంజాయి దందాను కొనసాగిస్తుంది. ఏపీలోని పసుపులంక, చింతూరు, మోతుగూడెం ప్రాంతాల నుంచి మునవర్ అలీ అనే వ్యక్తి మరి కొంత మందితో 319 కిలోల గంజాయిని తరలిస్తున్న క్రమంలో గంజాయిని తీసుకవస్తున్న వారంత పట్టుబడ్డారు. వారిని విచారించగా నిజామాబాద్ కు చెందిన మునవర్ అలీ మరి కొంతమంది స్మగ్లర్లు గంజాయిని తీసుకవస్తున్నపుడు ఎక్సైజ్ పోలీసులు పది మందిని అరెస్టు చేశారు. గంజాయిని తరలిస్తున్న రెండు కార్లు, ఒక స్కూటీని, రెండు బైక్లను సెల్ఫోన్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.79.75 లక్షలు, రెండుకార్లు, స్కూటీ, బైక్ విలువ రూ. 21 లక్షలు మొత్తంగా రూ. కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయితోపాటు రెండు కార్లు, ఒక స్కూటీతో రెండు బైక్లు పాటు 9సెల్ఫోన్లన స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో పది మంది అరెస్టుని అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏపీ పసుపులంక నుంచి హైదరాబాద్కు స్కూటీపై తరలిస్తున్న 14 కేజీల గంజాయిని, చింతూరు నుంచి హైదరాబాద్కు కారులో తరలిస్తున్న 100 కేజీలు, ఏపీ లోని మోతుగూడెం నుంచి హైదరాబాద్కు కారులో తరలిస్తున్న 180 కేజీల గంజాయిని భద్రాచలం చెకోపోస్టు వద్ద పట్టుకున్నారు. మరో రెండు కేసుల్లో 25 కేజీల గంజాయిని పట్టుకున్నారు. 14 కేజీల గంజాయిని హైదరాబాద్కు తరలిస్తున్న క్రమంలో ఫతేనగర్ బాలనగర్కు చెందిన శక్తి రాహుల్, గోపిశెట్టి అక్షిత్లను అరెస్టు చేశారు. 100 కేజీల గంజాయిని పట్టుకున్న కేసులో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తల్లికుమారులు నేరెళ్ల అపర్ణ, నేరేళ్ల అఖిల్లను అరెస్టు చేశారు. 180 కేజీల గంజాయి కేసులో బేగం బజార్కు చెందిన దత్తు పంచాల్ను అరెస్టు చేశామని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఈఎస్ జానయ్యలు తెలిపారు. 20 కేజీల గంజాయిని హైదరాబాద్కు తరలించడానికి తరలిస్తున్న సమయంలో ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఒరిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి చెందిన గణేష్, శేఖర్ చౌదరిలను అరెస్టు చేశారు. గుంటూరుకు చెందిన బొనిగెల మహేస్, బాపట్లకు చెందిన చేగుడి దినేష్ ఐదు కిలో ల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని పట్టుకున్న భద్రాచలం సీఐలు రహీమ్ ఉన్నీసా బేగం, ఎస్ రమేష్, ఎస్సైలు కే.గౌతం, అల్లూరి సీతామారామరాజు, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అలీం, కానిస్టేబుళ్లు కె. బాబు, వీరబాబు, రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్రావులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్రెడ్డి అభినందించారు.

# ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 10 లక్షలతో రెనోవేషన్ పనులు చేపట్టిన భవనంలో జూనియర్ కళాశాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి/ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్24:** ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ్ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి జూనియర్ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కూసుమంచి మండలం పరిసర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ చిరకాల కోరికను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళలను కమిటీలుగా వేసి 637 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు సరి చేశామని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించిన రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించామని అన్నారు. పేదవాడి వైద్యం కోసం ఎన్ని వేల కోట్ల ఖర్చు వచ్చిన వెనకడుగు వేయడం లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. కళాశాలలో ఇప్పటికే 50 మంది చేరారని, మరో 15 రోజులలో ఈ సంఖ్య 150 వరకు చేరుతుందని ఆశిస్తున్నట్లు అధికారులు తెలిపారని, చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమయం ఉన్నప్పుడల్లా కళాశాలకు వస్తానని, రాబోయే 2 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాలోనే ప్రైవేట్ సెక్టార్ కు ధీటుగా ఉత్తమ జూనియర్ కళాశాలగా కూసుమంచి కళాశాలను తీర్చిదిద్దడంలో సిబ్బంది పనిచేయాలని మంత్రి కోరారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరపున కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్య, వైద్యంపై మంత్రి ఆదేశాలతో జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుంచి 6వ తరగతి చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇంగ్లీష్ ల్యాబ్ ల ద్వారా



విద్యార్థులకు ఆంగ్లం నేర్పడంతో పాటు వారు ఆంగ్లం మాట్లాడే విధంగా అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం 70 జిల్లా అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులు చివరి దశకు చేరుకున్నాయని కలెక్టర్ అన్నారు. కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, 400 విద్యార్థులకు అనుగుణంగా ఈ కళాశాల నిర్మించామని, ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యార్థుల సంఖ్య వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేటు పాఠశాలల్లో టీసీ తీసుకున్న విద్యార్థులతో సంప్రదిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంత్రి, కళాశాలలో చదివే విద్యార్థినులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.









# ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రైవేటు కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి
- కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు
- ఖమ్మం నగరంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 24:** ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో 200.00 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని, టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నేడు శంకుస్థాపన చేసుకున్న సీసా రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని మంత్రి ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పోజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలని, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నెరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికీ అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశు భ్రమైన ప్రదేశాలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మరోమారు







సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇర్రిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్







డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు,

# జ్యోతిరావు పూలే ఆశయాలతో కుల నిర్మూలనకై కృషి చేద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**గుండాల సెప్టెంబర్ 24 నవభూమి:** కుల నిర్మూలన కోసం ఆవిర్నిశలు కృషిచేసిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి ఆశయాల కోసం అందరూ పనిచేయాలని కుల నిర్మూలన కై కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బందారి ఐలయ్య, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు లు పిలుపునిచ్చారు. సత్యశోధకు సమాజ్152వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుండాల మండలంలోని కాచనపల్లి గ్రామంలో నిర్వహించిన కుల నిర్మూలన ఆచరణాత్మక సదస్సుకు అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి యనగంటి చిరంజీవి అధ్యక్షత వహించగా, వక్తలు మాట్లాడుతూ

జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజం స్థాపించారు. వారు కుల నిర్మూలనకై పాఠశాలలో ప్రజా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక అవమానాలు అగ్రకులాలతో ఎదురైన ధీటుగా ఎదుర్కొని నిలబడి అనేక మంది దళితులను మైనార్టీలను విద్యార్థులుగా తీర్చిదిద్ది ఉన్నత ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది అనేక పాఠశాలలు నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేశారని వారు అన్నారు. ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన ఇంకా కులం పేరుతో మతం పేరుతో అరాచకాలు జరుగుతున్నాయని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రూపుమాపి ఆ స్థానంలో నేటి బిజెపి ప్రభుత్వం మనధర్మ శాస్త్రాన్ని తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే విద్యాసంస్థల్లోకి జ్యోతిష్య శాస్త్రం మనుశాస్త్రం లాంటి పాఠ్యంశాలను చేర్చడం కోసం ప్రయత్నాలు చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం తీసుకొస్తుందని వారు అన్నారు. నేటి బిజెపి ప్రభుత్వం దేవుడి పేరుతో కులం మతం అంశాలను ముందుకు తీసుకువచ్చి ఐక్యమత్యంగా ఉంటున్న భారతీయుల మధ్య కులాల చిచ్చు రేపుతుందని వారన్నారు. వెనుకబడిన తరగతులను ప్రధానంగా ముందుకు తీసుకొస్తామని చెప్పి ద్రౌపది మురుమాలాంటి వారిని రాష్ట్రపతిగా నియమించి మా కంట్లో మాయలే పొడిచేటట్టుగా ఆమెతోటే నూతన అటు విషవృక్ష నియమాలు చట్టం తీసుకువచ్చి ఆదివాసీలను అడవుల నుంచి బయటికి వెళ్లగొట్టడం కోసం పిసా గ్రామసభలు అటవీ హక్కుల చట్టాలను అంతం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అటవీ సంపాదన మొత్తం దోచుకుని ఆదానీ అంబానీ కార్పొరేషకులకు దోచి పెట్టడం కోసమే ఇవన్నీ నూతన చట్టాల పేరుతో ముందుకు వస్తుందని వారు అన్నారు. కులం మతం మా ముసుగులో దేవుళ్ళ పేరుతో అయోధ్య రామ మందిరం, మణిపూర్లో అటవీ సంపదపై ఆదివాసీలపై దాడులు ఇవన్నీ బిజెపి ఎత్తుగడలేనని వారన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ఎంతోమంది అమరవీరులు చేశారని ఈ దేశంలో కులమత విభేదాలు లేకుండా అందరూ సమానమైన అని ఆచరణాత్మకంగా ప్రచారం చేసుకుంటున్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీలపై కక్షగట్టి నేడు బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్,అర్బన్ నక్సలైట్ల, ఊపా చట్టం, పీడి యాక్ట్ లాంటి చట్టాలను తీసుకువచ్చి ప్రశ్నించే గొంతుకులను నొక్కి పడేస్తుందని వారు అన్నారు. నూతన చట్టాల పేరుతో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే వారిని ఎన్కౌంటర్లు నిర్బంధాలకు గురిచేస్తూ అక్రమ ఆస్తులు సంపాదించుకుంటున్న బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వ్యక్తులకు అవార్డులు



ఇచ్చుకుంటూ పదవులు ఇచ్చుకుంటూ ప్రోత్సహిస్తున్నారని వారు అన్నారు. కులం మతం పేరుతో ప్రజల్ని విభజించు పాలించు అనే పద్ధతులు తీసుకువస్తున్న చట్టాలను అంశాలను పక్కకు పెట్టి ప్రజల ఐక్యమత్యం చేసే విధంగా ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమాలు చేస్తున్న వారిని ప్రోత్సహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు, పూనెం రంగయ్య,బట్టు ప్రసాదు డి ప్రసాదు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరప రాజేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్షిక రవి, కల్తి వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు బత్తిని సత్యం శేఖర్ లాజర్ యాసరపు వెంకన్న, భూషణం, ఏ ఐ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ, డివిజన్ మండల నాయకులు లాలు, వీరన్న, భద్రక్క, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం

- జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం
- నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన
- ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు
- అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఉమ్మడి ఖమ్మం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణంపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల






**ఖమ్మం నవభూమి బ్యూరో,సెప్టెంబర్ 24:** జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం అంశంపై, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కుంభవృష్టి వరదల కారణంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్ధరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రైయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్దించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు. లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుందని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు. వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ ను బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

- సీఈఓ సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష






**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులపరిష్కరించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. కాగా, ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్-ఎస్ఆర్ -2025 తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారు. కొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. కాగా, మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.

## ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత...కేసు నమోదు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 24 ( నవభూమి )** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీలో సుమారు 15 క్వింటాల పీ డీ యస్ బియ్యం నిల్వ సమాచారంతో సోమవారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య కథనం ప్రకారం పాపకొల్లు గ్రామంలో గల నిమ్మటూరి సత్యం ఇంటి ఆవరణలో ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ బియ్యం డంపును కనుగొన్నారు.గరిక రామారావు, కొట్టే నరసింహారావు,వాంకుడోత్ రఘు అనే వ్యక్తులు లబ్ధిదారుల వద్ద నుండి కొనుగోలు చేసుకుని డంపు నిల్వ చేసుకున్నారు.సోమవారం మధ్యాహ్నం సమయంలో స్థానిక పోలీసు,కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి వారి వద్ద నుండి సుమారు 14 క్వింటాళ్ళ 40 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొని,సదరు పైన పేర్కొన్న నలుగురిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండెపోటుతో సీపీఎం సీనియర్ సభ్యుడు కొప్పుల జనార్ధన్ మృతి: నివాళులర్పించిన నున్నా



**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 24:** మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ శాఖ సభ్యుడు కొప్పుల జనార్ధన్ (71) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. జనార్ధన్ మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి జనార్ధన్ మృతదేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడారు. జనార్ధన్ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేశారని తెలిపారు. పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన శక్తి వంచన లేకుండా పని చేసేవారిని తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన వ్యవసాయ కూలీలతో, అట్టడుగు వర్గాలతో మమేకమవుతూ వారితో సోదరభావంగా ఉండే వారిని అన్నారు. మృతునికి భార్య పుష్పావతి, కూతురు కవిత ఉన్నారు. జనార్ధన్ మృతదేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ, పి మోహన్ రావు,వడ్లమూడి నాగేశ్వరరావు, కొప్పుల రామయ్య, కొప్పల ఉపేందర్, యండ్లపల్లి వెంకటరామయ్య, పుచ్చకాయల నాగేశ్వరావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, దొండపాటి రమేష్, శ్యామ్ కుమార్,నారాయణ, నర్రా కిషన్, సురేష్, మాస్ లైన్ నాయకులు బందేల వెంకయ్య, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వీరేల్లి అప్పారావు, టిఆర్ఎస్ నాయకులు యండపల్లి ఉపేందర్, నాగయ్య, యండపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌గా శ్లోకా కిరణ్



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 24 :** జిల్లాస్థాయిలో ఖమ్మంలో జరిగిన రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ గా సాయిస్ఫూర్తి డి ఏవి స్కూల్ విద్యార్థిని శ్లోక కిరణ్ గోల్డ్ మెడల్ సాధించారు. మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ తణుకు శేష సాయి శ్రీ ఈ విషయం వెల్లడించారు. రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 2024 అండర్ 7-9 కాడెట్ రింక్ -4-1 లాప్ 200 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్, రోడ్ త్రీ 100 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆమె వివరించారు. రాష్ట్రస్థాయిలో జరిగే రోలర్ స్కేటింగ్ పోటీ లో పాల్గొనేందుకు శ్లోక కిరణ్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన పిడి కె కుమారస్వామి, పిడిఎం రామ్ శెట్టి, సాయిస్ఫూర్తి డి ఏవి పాఠశాల గౌరవ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, డి ఏ వి జోన్ -ఎ రీజనల్ ఆఫీసర్ జి ఆర్ కే ప్రసాద్, సాయిస్ఫూర్తి కాలేజీ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరు శేషరత్నకుమారి శ్లోక కిరణ్‌ను అభినందించారు

## కారం మానసకి ప్రొస్తేటిక్ లింబ్ కృత్రిమ కాలు ఏర్పాటు



**ములకలపల్లి సెప్టెంబర్ 24 నవభూమి:** ములకలపల్లి మండలంలో అత్యంత మారుమూల గ్రామమైన పాత గుండాలపాడు గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన కారం మానస తండ్రి కారం వెంకటేష్ చిన్నప్పటి నుండి ఎంతో చలాకిగా ఉండి చదువులలో ముందుండేది. ఎనిమిదవ తరగతిలో ఉండగానే అంతుచిక్కని వ్యాధితో కాలు సెప్టిక్ అయ్యి కొంతకాలానికి ఇంటర్ చదువుతుండగా 2022 సంవత్సరములో కాలు తీసివేయవలసి వచ్చింది. ఈలోగా ఇంజనీరింగ్ సీట్ సాధించినప్పటికి ఆర్థిక ఇబ్బందులకు తోడు వైఖల్యం తొడవడముతో మానసికముగా క్రుంగి చదువు మానివేసి ఇంటివద్దనే ఉంటుండగా గత ఏడాది చలికాలములో ఆ గ్రామానికి రగ్గులు అందించేందుకు పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ గూడెనికి వచ్చిన ములకలపల్లి గ్రామ వాసి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు గమనించి ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమెను ఇంజినీరింగ్ చదివేలా తల్లిదండ్రులను ఒప్పించి మరొకవైపు ఆమెకు ప్రొస్తేటిక్ లింబ్ కృత్రిమ కాలు నాణ్యమైంది కావాలంటే లక్షకు పైగా ఖర్చు రావడముతో తనకు పరిచయమున్నా స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి పినపాకకు చెందిన సామాజిక కార్యకర్త తోలేం శ్రీనివాస్ సహకారంతో విజయవాడకు చెందిన శ్రీనివాసరావు ఆర్థిక సహాయముతో హైదరాబాద్ లోని ఎవల్యూషన్ ప్రొసెస్టిక్ లింబ్స్ సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు సహకారముతో ఆమెకు విదేశాలనుండి దిగుమతిచేసుకున్న సుమారు లక్షరుపాయల వ్యయముతో ఆధునాతనమైన ప్రోస్టేటిక్ లింబ్ ను సోమవారం హైదరాబాద్ లో అమర్చడముతో ఆమె ప్రస్తుతము సాధారణంగా నడుస్తూ ఇంజినీరింగ్ చదువు కొనసాగిస్తున్నది. కారం మానస కుటుంబం యొక్క స్థితిగతులు గమనించి తనకు కృత్రిమకాలు అందించేందుకు కృషి చేసిన ఖమ్మం రూరల్ ఎస్ఐ పుష్పాల రామారావుకు దాతకు కారం మానస ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి/నవభూమి బ్యూరో,సెప్టెంబర్ -24:** చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలం హట్యాతండాలో పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 150 మీటర్ల క్రింద పెద్ద గండి పడిందని యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చామని, క్రింద ఉన్న యూటి వాల్ నీటిలో ఉండటం వల్ల డ్యామేజ్ కావడం, దీనిని అధికారులు గ్రహించలేని కారణంగా నీటి విడుదల చేస్తే యూటి కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ కారణాల వల్ల దిగువున ఉన్న రైతులకు సాగునీటి సరఫరా రెండు మూడు రోజులు ఆలస్యమైందని, యుద్ధ ప్రాతిపదికన గత 2 రోజుల నుంచి అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి మరమ్మతు పనులు చేశారని మంత్రి తెలిపారు. మంగళవారం ఉదయం 500 క్యూసెక్కుల నుంచి మొదలు పెట్టి పెంచుకుంటూ మధ్యాహ్నం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పూర్తి స్థాయిలో 3200 క్యూసెక్కుల నీటి విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు. దేవుడి దయ వల్ల కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, 2 పంటలకు సరిపడా సాగునీరు ప్రాజెక్టులలో ఉందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 పంటలకు నీళ్లు విడుదల చేస్తుందని అన్నారు. వరదల వల్ల వచ్చిన ఉపద్రవంతో ఆశించిన దాని కంటే రెండు, మూడు రోజులు సాగునీరు అందించడం ఆలస్యమైందని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## పరిసరాల పరిశుభ్రతకు మనమంతా పాటుపడాలి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు మనమంతా పాటుపడాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రపరిచారు. చెత్త, చెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని అన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతియటా ఒక్క మొక్కను నాటి దానిని పరిరక్షించాలని సూచించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడిన వారవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమీషనర్ బాలకృష్ణ, ఏఈ వీరాంజనేయులు, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు

**(1వపేజీ తరువాయి)** ఖమ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమాలత, కార్పొరేటర్ లు, ఎక్సైజ్, ఆర్ అండ్ బి., మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











# ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాల్లో మార్పు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, పెన్షన్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి
- పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 24:** పి ఆర్ టి యు బోనకల్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మంగళవారం చిరునోముల ఉన్నతపాఠశాల ఆవరణలో మండలశాఖ అధ్యక్షులు కొనకంచి రామ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ముందుగా మండల శాఖ ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవం గా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.....ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో పాఠశాల విద్యాసంచాలకులు ఈ నెల 20 న జిల్లా కలెక్టర్ లకు విడుదల చేసిన ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక విద్యకు తూట్లు పొడిచేలా ఉన్నాయని, తక్షణమే మార్గదర్శకల్లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ 25 ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90 మంది కి ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులుకు 7 ఉపాధ్యాయ పోస్టులు ఉండేలా ఉపాధ్యాయ సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకోవడం శోచనీయమని, వర్క్ ఎడ్జెస్ట్ మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఆందోళనకుగురి చేయ వొద్దని, ఖాళీ పోస్టుల్లో వెంటనే డీఎస్సీ నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడన్నా విద్యార్థులు సంఖ్య తక్కువ ఉండి ఉపాధ్యాయులు సంఖ్య మరీ ఎక్కువ ఉంటే సర్దుబాటు చేయడాన్ని పి ఆర్ టి యు వ్యతిరేకించడం లేదని, అదే క్రమం లో విద్యార్థులకు న్యాయం జరిగేలా, నాణ్యమైన విద్య అందేలా విద్యాశాఖ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ డబ్బులు నెలలు గడుస్తున్నా విడుదల చేయకపోవడం, చివరికి ఉద్యోగ విరమణ చేసిన 6 నెలలకు కూడా పెన్షన్ బిల్లులు మంజూరీకాకపోవడం ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తోందని వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరీ చేయాలని డిమాండ్ చేసారు.

సర్వసభ్య సమావేశం లో జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, జిల్లా బాద్యులు జి సుజాత, సిహెచ్ రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, రత్నకుమార్, మండల నోడల్ అధికారి దామాల. పుల్లయ్య, మహిళా నాయకులు జి ఝాన్సీ, భాగ్యాలక్ష్మి, నాగలక్ష్మి, సిహెచ్ కోటేశ్వరరావు, గుత్తా శ్రీను, రాష్ట్ర,జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను

# కలిసిన పాల్వంచ కాంగ్రెస్ నాయకులు





**పాల్వంచ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్వంచ కు చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా బి మహేష్ కుమార్ గౌడ్ అధికార భాద్యతలు చేపట్టడంతో మంగళవారం కొత్వాల తో పాటు సుమారు 50 మంది ముఖ్య నాయకులు పాల్వంచ నుండి 12 కార్లలో హైదరాబాద్ కు వెళ్లి, కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పై నూతన అధ్యక్షుడి తో చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసే విషయంలో సమాలోచనలు చేసి నట్టు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలు కృషిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చినట్లు కొత్వాల తెలిపారు. అయన ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గం లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్ట పడుతామని హామీ ఇచ్చినట్టు వివరించారు. పాల్వంచ నుండి హైదరాబాద్ కు వెళ్లిన వారిలో కొత్వాల తో పాటు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు బరిపటి వాసుదేవ రావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు కాల్వ భాస్కర్, కాపర్తి వెంకటాచారి, వై వెంకటేశ్వర్లు, మెలిగ మహేష్, కాపా శ్రీను, శ్రీలతా రెడ్డి, గంధం నరసింహారావు, పాబోలు నాగేశ్వరరావు, వాసం మంగయ్య, బుడగం కిరణ్, కోలేటి రాంబాబు, అజ్మీరా రమేష్, బానోత్ బాలాజీ, కామా చారి, శెట్టిపల్లి సూరిబాబు, మాలోత్ కోఠి నాయక్, పండగ పురుషోత్తం, ఎస్ కె చాంద్ పాషా, బుడగం నాగేశ్వరరావు, గుండగాని అశోక్, పానుగంటి నవీన్, నరెట్ల వీరన్న, కోలేటి ఆదిలక్ష్మి, శశి, రామన్న, గణేష్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# పశు వైద్య శిబిరం విజయవంతం

**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 24:** తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ది 24/9/2024 మంగళవారం నాడు నిర్వహించబడింది. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్. నిశి జోషి 22 పశువులను పరీక్షించి వాటికి గర్భకోశ వ్యాధుల సంబంధించిన చికిత్సను అందించారు. మరియు 45 గేదె దూడలను నట్టల నివారణ మందు వాటికి తాగించడం అయినది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డాక్టర్. నిశి జోషి మీరు అధిక పాలు దిగుబడి కొరకు ఆడ దూడలను పొందుటకు వాటికి సరైన సమయంలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్లు టీ నాగభూషణం. ఎం వెంకటేశ్వర్లు, జూనియర్ వెటర్నరీ అధికారులు నాగరాజు, చుక్కారావ్ మరియు గోపాల్ మిత్రులు, ఆర్ లక్ష్మణరావు, ఏం బాబురావు, డి వెంకటేశ్వర్లు, దాసు, రమేష్, సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మౌంట్ కార్మెల్ చర్చ్ వేడుకలు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 24 :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ మౌంట్ కార్మెల్ చర్చ్ లో తిరు హృదయ దేవాలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విచారణ గురువుల ఆహ్వానం మేరకు ప్రధాన అర్చకులుగా ఫాదర్ అగస్టిన్, సహాయక గురువులుగా ఫాదర్ అజయ్, ఫాదర్ తంబి, ఫాదర్ సురేష్ లు పాల్గొని చర్చి వార్షికోత్సవ పండుగ ప్రార్థనలు జరిపించారు . గురువులకు సంఘ యువతులు కోలాట నృత్యాలతో క్రైస్తవ గీతాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకకు హాజరైన గురువులను సత్కరించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ ఫాదర్ కృప, విచారణ, సహాయ గురువులు ఫాదర్ జార్నేష్, కన్యకా స్త్రీలు (సిస్టర్స్) సంఘ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి అండగా సిపిఐ పార్టీ



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబరు 24 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, పేరాయి గూడెం పంచాయతీలో గల నల్లమల గిరి ప్రసాద్ నగర్ లో నివాసం ఉంటున్న రామ బ్రహ్మచారి అనే వ్యక్తి కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. అతనికి సిపిఐ పార్టీ అండగా నిలించింది. సిపిఐ నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీం ఆధ్వర్యంలో 25 కేజీలు రైస్ బ్యాగు మరియు రూ.2500 రూపాయల ఆర్థిక సాయంగా చేశారు. వారి కుటుంబానికి సీపీఐ పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, మండల కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయ్ కాంత్, సత్యం, చెన్నారావు, అబ్బాస్, బలరాం, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

## సమాజ సేవ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి




**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 24:** విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవ పట్ల అవగాహన కలిగి ఉండాలని గార్ల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇస్లావత్ చాంప్ల సూచించారు. గార్ల జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ ఎస్ ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యాభ్యాసం చేసి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఓ అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు రవీందర్, సోమన్న,జోగ్యా, సత్య నారాయణ, నాగేశ్వరరావు, రాం బాబు, శ్రీనివాస్, సుజాత, లక్ కుమాల్, స్రవంతి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యారంలో బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** మాణిక్యారం యు పి ఎస్ స్కూల్ నందు సుమారు పుష్కర కాలానికి పైగా పాఠశాల నందు విద్యార్థులకు 8వ తరగతి వరకు వివిధ సబ్జెక్టులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు బదిలీలపై వివిధ ప్రాంతాలకు వెళ్లారు. వారిని మంగళవారం ఎస్ఎంఎస్ కమిటీ గౌరవంగా సన్మానించి వీరు మా గ్రామంలోని విద్యార్థులకు నేర్పిన విద్యాబుద్ధులను వారి కృషిని వక్తలు డిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ, మాజీ ఎంపీపీ ఎదలపల్లి సత్యం, మాజీ ఎంపీటీసీ బానోత్ రోజా ఎస్ఎంఎస్ కమిటీ మాజీ చైర్మన్ ఎదలపల్లి పద్మ, ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు బండారి సత్యం, మాణిక్యరం గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్ భాణోతు రాంబాబు, పేరెంట్ రామటెంకి గణేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. వారు పిల్లలపై చూపిన శ్రద్ధ విద్య బోధనలను గురించి కొనియాడారు. వీరు ఎక్కడికి అయితే వెళ్లారో ఆ స్కూల్ యొక్క పిల్లలను తీర్చిదిద్దాలని, అలాగే వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరుకున్నారు ఈ సమావేశానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి రమేష్ అధ్యక్షత వహించారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయులను నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం తెలియజేశారు. ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.సి శర్మ, అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

■ **అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**చంద్రుగొండ సెప్టెంబర్ 24 నవభూమి:** మహిళలు ప్రభుత్వ ప్రోత్సహకాలను, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కోరారు. మంగళవారం మండల పర్యటనలో భాగంగా తొలుత కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహంలో విద్యార్థులకు తన స్వంత ఖర్చులు రూ.10వేలతో క్రీడసామాగ్రిని క్రీడా విద్యార్థులకు అందజేశారు. కస్తూర్భగాంధీ బాలికల వసతిగృహంలో రూ.47.50లక్షలతో మౌలిక వసతులు కోసం పనులకు భూమిపూజ చేశారు.



మండల పరిషత్ కార్యాలయంలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళశక్తి కార్యక్రమంలో భాగంగా రూ.9లక్షల చెక్కులను మహిళా లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా మండలంలో రూ.90లక్షల రూపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రి, గిరిజన ఆశ్రమ పాఠశాలకు, సబ్ స్టేషన్, డ్రైనేజి, సిసిరోడ్ల నిధులు మంజూరైనాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అశోక్, ఎంఈఓ సత్యనారాయణ, తహసీల్దార్ సంధ్యరాణి, ఏపిఎం సంతోష్, కెజిబివి స్పెషలాఫీషర్ కవిత, నాయకులు అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ బోజ్యనాయక్, నల్లమోతు రమణ, బడుగు శంకర్, సంకా శంకర్, ధరావత్ రామారావు, ఇంజం అప్పారావు, కీసరి భద్రయ్య, బోగినబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం సమస్యలకు పరిష్కారం మార్గం

■ **28 వరకు మెగా లోక్ అదాలత్...**
**వినియోగించుకోవాలని యస్ఐ విజ్ఞప్తి**

**జూలురుపాడు, సెప్టెంబర్ 24 (నవభూమి)** ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తారీకు వరకు కొత్తగూడెం జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏమైనా కేసులు నమోదైన వున్నట్లయితే మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు గమనించి వారికి సంబంధించిన వారికి సమాచారం ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. కక్షి దారులు రాజీ పడదగిన కేసుల లో ఉన్నవారు పరిష్కరించుకోవడమే మంచిదని సమయము,సొమ్ములు ఆదా అవుతాయని తద్వారా స్నేహ భావం పెంపొందుట వలన శాంతి,సామరస్యం వెల్లి విరిసి అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.రాజీమార్గమే రాజ మార్గమని అదే పరిష్కార మార్గమని తద్వారా మానవ సంబంధాలు మెరుగు పడి మానవత్వం తో నేర రహిత మెరుగైన సమాజం నిర్మించి భావి తరాలకు బంగారు బాట వేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మీకు తెలిసిన వారి పై ఏమైనా



కేసులు ఉంటే వాటిని పూర్తి పరిష్కారం (రాజీ) చేసుకుని కోర్టుకు హాజరైనట్లయితే,ఆ కేసులను పూర్తిగా మూసి వేయడం జరుగుతుంది. గొడవలు, ప్రమాదాలు, మోసపూరిత (చీటింగ్), వివాహ, చిన్న చిన్న దొంగతనాలకు సంబంధించిన ఇతర రాజీ పడదగిన మొదలైన కేసులు ఈ మెగా లోక్ అదాలత్ లో పరిష్కరించు కొని రాజీ పడితే కేసులు శాశ్వతంగా తొలగించబడతాయి. ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దీని కోసం ఫిర్యాదుదారు మరియు నేరస్తుడు (రాజీ పడినవారు) తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని కొత్తగూడెం కోర్టుకు రావాలని విజ్ఞప్తి చేశారు.పూర్తి సమాచారం కోసం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712682041,కోర్టు కానిస్టేబుల్ 9704694238, 9959124768 నెంబర్ల లో సంప్రదించాలని కోరారు.

# జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు: మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్




**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 24:** జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల్లో మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిషన్ భగీరథ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ..... నాలుగు రోజులపాటు ఉదయం 9:30 గంటల నుండి సాయత్రం 5.00 గంటల వరకు 22 గ్రామ పంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులకు (%ఎజూఃం%) సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో వారికి పైప్ లైనుల మారమ్మత్తు లు ఎలా చేయాలి, చేతి పంపు రిపేర్ ఎలా చేయాలి, గ్రామ పంచాయతీ మంచినీటి బోర్ మోటర్లు పై శిక్షణ, మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహనా కార్యక్రమం లు అనుభవజ్ఞులై న ట్రైనర్స్ ద్వారా ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

మొదటిరోజు త్రాగు నీటి క్వాలిటీ అవగాహన మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శాస్త్రి, ఎస్ ఈ సదాశివ కుమార్, తహసీల్దార్ చందర్, డి ఈ శ్రీనివాస్, ఏ ఈలు చంద్ర శేఖర్, సురేష్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

**కొత్తగూడెం సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఏపీపీలు పివిడి లక్ష్మి, ఎన్.లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి, లాడ్స్ ఊట్కూరు పురుషోత్తమరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య అనుబ్రోలు రాంప్రసాదరావు, పిట్టల రామారావు, మల్లెల ఉషారాణి, మెందు రాజమల్లు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉద్యోగులు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, యాధా రమణ, దీకొండ రవి, ఉష, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా

# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి:ఎస్పీ రోహిత్ రాజు

■ ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి





**కొత్తగూడెం సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** 'జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 24:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డు లు,ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మంగపతిరావు భవనంలో వంగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పాటు రేషన్ కార్డు లు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోవడం వలన అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. అక్టోబర్ నుండి ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని సంబంధిత శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించడం హర్షనియమని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చూడాలని సియం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటికే సంక్షేమ పథకాలకు దూరం గా ఉన్న లబ్ధిదారులకు నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు పేద,మధ్యతరగతి కి చెందిన ప్రజలను దూరం చేయవద్దని కోరారు. మండలంలో రుణా మాఫి కాని రైతులందరికీ రుణాలు మాఫి



చేయాలని, స్దానిక సిహెచ్ సి హాస్పిటల్ లో పూర్తి స్దాయిలో వైద్యులు, సిబ్బంది ని ఏర్పాటు చేయాలని,అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా,మండల కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి,కె.ఈశ్వర్ లింగం,ఎ.వీరాస్వామి,జి.రాజారావు,ఎ.సత్యవతి, యం.నాగమణి, బి.ఉపేందర్ రెడ్డి, సిహెచ్ ఎల్లయ్య, కై బాబు,శాఖ కార్యదర్శులు ఎ.రామకృష్ణ, మల్లయ్య, సర్వర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ముందుండే చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాలకు టిఎల్ఎం సామగ్రి అందజేత



**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు మండలం కొమరారం కాంప్లెక్స్ నందు జిల్లా పరిషత్ పాఠశాల కొమరారం, యుపిఎస్ పోలారం పాఠశాలలకు టిఎల్ఎం సామాగ్రిని చేతన ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూ ముందుండే చేతన ఫౌండేషన్ పాఠశాలలకు అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలు చేస్తున్నందుకు అభినందించారు. ఏజెన్సీ గ్రామాలలో పాఠశాలలకు సహాయ సహకారాలు, గిరిజన ఆదివాసీ పిల్లలు వాటిని వినియోగించుకొని తమ చదువులో రాణించగలరని ఆశిస్తున్నాము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు, అమర్ సింగ్ తండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తులాల్ వీటిని రెండు పాఠశాలలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్, పోలారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పంట నమోదు తప్పనిసరి

## జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



**మణుగూరు సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బాబురావు అన్నారు. మంగళవారం మణుగూరు మున్సిపాలిటి పరిదిలోని అన్నారం గ్రామంలో ఆయన పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుబరోసాలో బాగంగా రైతులకు క్వింటాకు 500 రూపాయాల బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు తప్పనిసరిగా తమ వంట వివరాలను వ్యవసాయా అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్లైన్ ద్వార పంట నమోదు జరిగిన రైతుల మాత్రమే ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారాని అన్నారు. రైతులు సాగుచేస్తున్న అన్ని పంటల వివరాలను అధికారులకు అందజేయాలని సూచించారు. త్వరలో డిజిటల్ క్రాఫ్ సర్వే కార్యక్రమం చేపడతామని సూచించారు. ఈ సందర్భంగా పంటల నమోదు కార్యక్రమంపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగతిన నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ వ్యవసాయాధికారి చటర్జీ, సహయ వ్యవసాయాధికారి కోమరం లక్ష్మణరావు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరన్న అక్రమ అరెస్టును ఖండించిన బిఆర్ఎస్ నేతలు

## బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్24–** ప్రజా సమస్యల పై అనునిత్యం పోరాడే బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న పై అక్రమ కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం నగర కారాగారంలో ఉన్న వీరన్న ను ములాఖాత్ ద్వారా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తో కలిసి వీరన్న ను పరామర్శించారు అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఓ వ్యక్తి చేసిన ఆకతాయి చేష్టల్లో రగిలిన కొద్దిపాటి ఘర్షణను అదే గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడి కావాలని

పెద్దదిగా చేసి అధికార పార్టీ ఆధ్వర్యంలో అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు . అంతే కాకుండా విచారణ పేరుతో పోలిస్ స్టేషన్ కి పిలిపించి కావాలని పోలిస్ అధికారులు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. పేద ప్రజల పక్షాన, ప్రజలకి అండగా నిలబడే ఏకైక వ్యక్తి వీరన్న అని అన్నారు.కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో కావాలని అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారని ఉపేందర్ రెడ్డి ఆరోపించారు.అనంతరం .ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్,మంచా నాయక్,గంటా కృష్ణ,చామకురి రాజు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతలో సాయిస్ఫూర్తి విద్యార్థులు

## ■ ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా




**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 24 :** ఎన్ ఎన్ ఎస్ ఎస్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశం అంతటా సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ డే జరుపుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వుటుకూరు శేషరత్నకుమారి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థినీ, విద్యార్థులు పట్టణంలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో, ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థినీ,విద్యార్థులను దేశసేవ, సమాజసేవలో భాగస్వాములను చేయాలనే ఆలోచనతో ఈ ఎన్ఎస్ఎస్ విభాగమును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో, విద్యాలయాల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో విద్యతోపాటు సేవా దృక్పథం అలవర్చడం కోసమేనన్నారు. భారత రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ దీనిని స్వచ్ఛందంగా విద్యాసంస్థల్లో ప్రవేశపెట్టాలని సిఫార్సు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ జాతీయమీ సేవా పథకం( ఎన్ఎస్–ఎస్ ) కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. సమాజంలోనే పేద వర్గాల పట్ల సానుకూల దృక్పథం ఎన్ఎస్ఎస్ ద్వారా అలవడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదల స్థితిగతులను వీరు గమనించడం ద్వారా భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బలుసుపాటి సీతారాములు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్



**టేకులపల్లి సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్, భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 సందర్భంగా మంగళవారం సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో సులానగర్ లో ప్రజలు, వైద్య సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం 10 లక్షలకు పైగా మరణాలు కేవలం పొగాకు సంబంధించిన ఉత్పత్తులు యువత తీసుకోవడం వలన జరుగుతున్నాయని చెప్పారు. పొగాకు పీల్చడం ద్వారా అతనితో పాటు అతని కుటుంబంలోని పిల్లలు, వృద్ధులు, ఇతర సభ్యులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, పొగాకులో ఉండే నికోటిన్ వల్ల రక్తనాళాల సంకోచ వ్యాకోచాలు తగ్గి తీవ్రమైన గుండె సమస్యలు హైబీపీ గుండెపోటు బారిన పడడం, ఊపిరితిత్తుల వ్యాధులు అయిన దగ్గు ఆయాసం క్యాన్సర్ క్షయ వ్యాధి బారిన పడటం జరుగుతుందని అన్నారు. యువతలో సంతానలేమి సమస్యలు, ఎముకలు గుల్లబారి అరిగిపోవడం విరిగిపోవడం, నరాల బలహీనత, దంతాలు, చిగుర్ల సమస్యలు, నోటిలో, ప్రేగులో ఉండే సున్నితమైన మ్యూకస్ పొర దెబ్బ తినడం వల్ల నోటి క్యాన్సర్ తదితర సమస్యల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. పొగాకు వాడకాన్ని సమాజం నుండి సమూలంగా నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మంగతార, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య, సింగ్, అంగన్వాడీ సూపర్వైజర్లు అనురాధ, నిర్మల, లక్ష్మీ, యశోద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# పిఆర్టియు బోనకల్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

## ■ అధ్యక్షునిగా కొనకంచి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా మద్దినేని




**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 24:** పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం మండల నూతన కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొనకంచి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా మద్దినేని వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం బోనకల్ మండలశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిరునోముల ఉన్నత పాఠశాల ఆవరణ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు యలమద్ది వెంకటేశ్వర్లు, రంగారావు సమక్షం లో ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి వ్యవహరించగా సభ్యులందరు నూతన కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నూతన కమిటీని పలు ఉపాధ్యాయులు, మండల నాయకులు, అధికారులు అభినందించారు. నూతన కమిటీ వివరాలు అధ్యక్షులుగా కొనకంచి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి గా మద్దినేని వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులుగా దుర్గా ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్వి రవి కిరణ్, ఉపాధ్యక్షులుగా బి కొండలరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా జి ఝాన్సీ, మహిళా కార్యదర్సులుగా సిహెచ్ మంగతాయారు, బేబి, కార్యదర్శిగా ఏ నరసింహారావు, జిల్లా కౌన్సిలర్లు గా ఆర్.వెంకటేశ్వర్లు, సిహెచ్.కోటేశ్వరరావు ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.

# మండల కేంద్రంలో ప్రజావాణి

## సమస్యలపై అర్జీలు సమర్పించిన ప్రజలు
## స్వీకరించిన ప్రత్యేకాధికారులు
## పరిష్కారానికి కృషిచేస్తామని వెల్లడి
## కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన భూమిని అక్రమంగా ఆక్రమించారని ఇండియన్ గ్యాస్ ఓనర్ కశ్యపపై ఫిర్యాదు

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 23-** తిరుమలాయపాలెం మండలం నుంచి సుబ్బులేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి ప్రజావాణి కార్యక్రమం ఒకటి ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల ఎంపీడీఓ. షేక్ షీలార్ సాహెబ్ అన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్ తహసీల్దార్ పివి రామకృష్ణ , ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన యొక్క భూమిని అదే గ్రామానికి చెందిన మరో మాజీ ఎంపిటిసి కశప్ప ఆక్రమించాడు అంటూ బాధితురాలు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది . అలాగే తిరుమలాయపాలెం మండలంలో నుంచి బ్లేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని 12 గ్రామపంచాయతీలతో నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రానందించిన కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు భీమా సౌకర్యం



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 24**: పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు భీమా సౌకర్యం కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీవో శాస్త్రిని కలిసి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న పలు ఇన్సూరెన్స్ పథకాలను క్షేత్రస్థాయిలో చేరవేసేందుకు సహాయ సహకారాలను కోరారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అనేక బీమా సౌకర్యాలతో పాటు, పొదుపు పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈరోజు ఏఐజి పాలసీలు 50, మరియు ఐపిపిబి అకౌంట్లు 40 చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, బిపిఎంలు నాగేశ్వరరావు, శేఖర్, ఫజల్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష గడువు తేదీ పొడిగింపు

**చొప్పదండి, సెప్టెంబర్ 24 (నవభూమి):** పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు అక్టోబర్ 7వ తేదీ వరకు పొడిగించారని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. అక్టోబర్ 8, 9 తేదీలలో జెండర్ ,కేటగిరి, ఏరియా, డిజేబులిటీ లలో పొరపాట్లు సరిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# జాతీయ స్థాయి ఆటల పోటీలకు నవభారత్ విద్యార్థులు

■ **అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్**

**పాల్వంచ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** ఈనెల 17 నుండి 19వ వరకు నల్గొండ లోని ఏకశిలా అడ్వాన్స్ డ్ లెర్నింగ్ స్కూల్ లో నిర్వహించిన సిబియస్ఈ క్లస్టర్ -7 అథ్లెటిక్స్ పోటీలలో పాల్వంచ లో గల నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. అండర్- 14 విభాగంలో షార్ట్ పుట్ నందు బి దియా సిల్వర్ మెడల్ కైవసం చేసుకోగా, అండర్ -19 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో టి జ్ఞానవి గోల్డ్ మెడల్ సాధించింది. వీరిరువురు అక్టోబర్ ఆరు నుంచి వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ యంవిఎస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎ శ్రీదేవి తెలిపారు. మంగళవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమం లో ఆయా విద్యార్థులను అభినందించారు. జ్ఞానవి అథ్లెటిక్స్ తో పాటు స్కేటింగ్ పోటీలలోను అద్భుతంగా రాణించి మూడు మెడల్స్ సాధించిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, ఆటలలో ఆసక్తి కనబరిస్తే వారిలో మానసికోల్లాసంతో పాటు, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించవచ్చునన్నారు.



తమ పాఠశాల విద్యార్థులు ప్రతియేటా జాతీయ స్థాయికి ఎంపిక కావడం హర్షణీయమన్నారు. వీరికి పాఠశాల అథ్లెటిక్ కోచ్ పవన్ కళ్యాణ్ శిక్షణను అందించి నట్టు వారు తెలిపారు.

# 27న ఛలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జన కార్యక్రమం

■ **ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, సాగర్**

**పాల్వంచ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 27న హైదరాబాద్ లో నిర్వహించనున్న విద్యార్థి మహాగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, సాగర్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల పరిధి లోని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ నెల 27న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో విద్యార్థి మహా గర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు కుప్పలుకుప్పలుగా ఉన్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు అవుతున్నప్పటికి తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటి వరకూ విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎనిమిది వేల కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజ్ రియాంబర్స్మెంట్ విద్యార్థులకు అందడం లేదన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో చాలీచాలని మెస్ ఛార్జిలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో వర్షానికి కురుస్తున్న భవనాలకు మరమ్మత్తులు,



భావనాలు లేని చోట సొంత భవనాలు నిర్మించాలన్నారు. గురుకులాల్లో సమయం మార్పుల కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేయాలన్నారు. అన్నిచోట్ల రెగ్యులర్ ఎంఇఓ లను, డిఇఓ లను నియమించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ, నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ భాగస్వామ్యమై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజీ నాయకులు అఖిల్, చరణ్, రవి, నాగబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురం అంగన్వాడి కేంద్రంలో
# పోషన్ అభియాన్ కార్యక్రమం

■ **సామూహిక శ్రీమంతాలు**

■ **సామూహిక అన్న ప్రసన్నాలు**




**నవభూమి బయ్యారం సెప్టెంబర్ 24-** బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజు పోషణ అభియాన్ పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడి టీచర్ రాగం విజయ ఆదర్శం లో ఈ కార్యక్రమాన్ని వివరించారు. గర్భిణీలకు, బాలింతలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సద్వినియం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని



అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు ఇవ్వాలన్నది ఈ పోషణ అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం పేర్కొన్నారు. పిల్లల బరువును కొలతలను చేసి వారికి ఎలాంటి పోషక పదార్థాలు ఇవ్వాలో అవగాహన కల్పించారు. పిల్లల వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలి అని సూచించారు. మత, శిశు, సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని సూపర్వైజర్ సరదాభి అన్నారు. ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ పేరిట మాస ఉత్సవాలను నిర్వహిస్తుంది తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్. సరదాభి బయ్యారం పిహెచ్సి డాక్టర్ సాగర్, స్పెషల్ ఆఫీసర్ లింగరాజు, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, ఏఎన్ఎం అరుణ, ఆశలు, వర్కర్స్,వెల్ఫేర్లు,తదితరులు పాల్గొన్నారు.